# కన్వెంషన్ ఆన్ సప్లిమెంటరీ కంపెన్సేషన్ ఫర్ న్యూక్లియర్ డామేజ్ (CSC) 1997 ఆమోద పత్రాలను అందచేసిన భారత్

ఫిబ్రవరి 4, 2016

కన్వెంషన్ ఆన్ సప్లిమెంటరీ కంపెన్సేషన్ ఫర్ న్యూక్లియర్ డామేజ్ (CSC) 1997 ఆమోద పత్రాలను ఈ రోజు వియెన్నా లోని అంతర్జాతీయ అటామిక్ ఎనర్జి ఏజెన్సీ (IAEA) కు భారత్ అందచేసింది. భారత రాయబారి మరియు శాశ్వత ప్రతినిధి, శ్రీ రాజీవ మిశ్రా IAEA యాక్టింగ్ డైరెక్టర్ జనరల్ Mr జువాన్ కార్లోస్ లెంటిజో కు ఈ ఆమోద పత్రాలను అందజేశారు. ఈ కన్వెంషన్ భారత్ కు ఆమోద పత్రాలు అందజేసిన 90 రోజుల తరువాత అనగా మే 4, 2016 నుండి అమలు లోకి వస్తుంది. ఫిబ్రవరి 2015 లో పౌర న్యూక్లియర్ లయబిలిటీ పై విడుదల చేసిన FAQs మరియు జూన్ 2015 లో ఆరంభించిన ఇండియా న్యూక్లియర్ ఇన్సూరెన్స్ పూల్ (INIP) తరువాత భారత్ లో సివిల్ న్యూక్లియర్ లయబిలిటీ కు సంబంధించిన అంశాలపై తీసుకున్న తుది చర్య ఇది.

న్యూ ఢిల్లీ
ఫిబ్రవరి 4, 2016